Eastern Power
Distribution Company of A.P. Ltd
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ
(An ISO 9001-2008 & ISO 27001:2005 Certified Company)

Corporate Communication Wing
Seethammadhara,Visakhapatnam-13.
Ph No: 0891-2582110 Cell: 9440812384
Visit us at:www.apeasternpower.com
e-mail:dgm_cc@apeasternpower.com
prasadkvrmjmc@gmail.com

## పత్రికా ప్రకటన

### ఏపీఈపీడీసీఎల్ ఇంధన పొదుపు అవార్డుకు దరఖాస్తుచేయడానికి చివరితేది డిసెంబరు 31

విశాఖపట్నం: డిసెంబరు 20: ఈనెల 31 లోగా ఇంధన పొదుపు అవార్డుకు దరఖాస్తుచేసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ (ఏపీఈపీడీసీఎల్) సీఎండీ అహ్మద్ నదీమ్ కోరారు. చివరితేదిని వినియోగదారుల సౌలభ్యంకోసం పొడిగించామని ఆయన మంగళవారం ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. అవార్డుకు దరఖాస్తులు చేసుకోవడానికి డిసెంబరు 31 వరకు పొడిగించామని ఆయన పేర్కొన్నారు. విద్యుత్‌ను ఆదాచేసే వినియోగదారులకు ప్రప్రథమంగా రాష్ట్రంలోని విద్యుత్ పంపిణి సంస్థ ఆవార్డులను అందజేస్తుందని ఆయన తెలిపారు. ఏపీఈపీడీసీఎల్ ఇంధన పొదుపు అవార్డుకు దరఖాస్తుచేసుకోవడానికి సంస్థ పరిధిలోని శ్రీకాకుళం,విజయగనగరం,విశాఖపట్నం,తూర్పు. పశ్చిమ గోదావరి జిల్లాల్లోని విద్యుత్ వనియోగదారులు అర్హులని ఆయన తెలిపారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా విద్యుత్ పొదుపును ప్రోత్సహించడానికి ఈ అవార్డును కొత్తగా ప్రవేశపెట్టామని సంస్థ (ఏపీఈపీడీసీఎల్) సీఎండీ అహ్మద్ నదీమ్ తెలిపారు. ఇంధన పొదుపు ఆవశ్యకతను గుర్తించడానికి వినియోగదారులకు అవార్డులు ఇస్తున్నామని ఆయన తెలిపారు. ముఖ్యంగా విద్యుత్ వినియోగ స్థాయిని పరిగణలోకి తీసుకుని నాలుగు విభాగాల్లోని వినియోగదారులకు అవార్డులు ఇస్తామని ఆయన తెలిపారు. అవార్డు ఎంపికకు సంబందించిన సమాచారం, దరఖాస్తులకోసం సంస్థ వెబ్‌సైట్ **www.apeasternpower.com** ను సందర్శించాలని ఆయన కోరారు. ఇహెచ్‌టి పారిశ్రామిక వినియోగదారులు, హెచ్‌టి పారిశ్రామిక వినియోగదారులు,ఎల్‌టి పారిశ్రామిక వినియోగదారులు, ఎల్‌టి గృహ వినియోగదారులుకు ఈ అవార్డులు ఇవ్వనున్నామని ఆయన తెలిపారు. 2010-11 ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ పొదుపు చర్యలు ఇతర సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిశీలించి అవార్డులకు నిపుణుల కమిటీ ఎంపికచేస్తుంది. పూర్తివివరాలకు సంస్థ కార్పొరేట్ కార్యాలయంలోని ఎనర్జీ విభాగంను సప్రదించాలని కోరారు. పూర్తిచేసిన దరఖాస్తులను విశాఖపట్నంలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయంలోని తమకు చేరునట్టు పంపించాలని కోరారు. దరఖాస్తులకు పంపే కవరుపై ‘ నామినేషన్ ఫర్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు బై ఏపీఈపీడీసీఎల్ ’ అని పేర్కొవాలని ఆయన కోరారు.

To
All the Bureau Chiefs/ Staff Reporters,
Print and Electronic Media,
Visakhapatnam city/District./
Srikakulam/Vizianagaram/Rajamundhry/
Eluru/Kakinada..

Dy.General Manager-Corporate Communication,
APEPDCL/Corporate Office/Visakhapatnam.

Copy submitted to:
The all CGM.s/GMs/S.E.s,/APEPDCL for information and creaating awarenes in the respective areas.
Copy to:
All the DE.s/ADE.s/AE.s/AAE.s/APEPDCL for information and creaating awarenes in the respective areas.

PNo: CCW/APEPDCL/Issued on Date:20-12-11